# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్**




**బద్వేల్,జూన్27.అక్షర టైమ్స్:-** ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని తొట్టిగారి పల్లెలో శనివారం పల్స్ పోలియో ఆటో ప్రచార రథం కార్యక్రమాన్ని రాజేష్ కుమార్ ప్రారంభించారు. వ్యాక్సిన్ క్యారియర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో ఏడు రూట్లల్లో పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 5424 మంది పిల్లలు పల్స్ పోలియో చుక్కలను వేయనున్నట్లు ఆయన తెలిపారు. పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని, విద్యార్థులతో ర్యాలీని చేయించి ,పిల్లల తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగిందన్నారు .మొదటి రోజు బూతులలో రెండు, మూడవ రోజులలో సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలి ఉన్న పిల్లలకు చుక్కలను వేయించనున్నట్లు వైద్యాధికారి శశివర్ధన్ రెడ్డి అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య మాట్లాడుతూ, రాబోయే రోజులలో ప్రతి పిల్లవాడు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండి, పోలియో లేని ప్రాంతంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి ,డి పి ఎం ఓ శంభూ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎంలు ,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.




www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా


# టెట్ పై భయాందోళనలు వీడండి

**యుటిఎఫ్ టెట్ కోచింగ్ ప్రారంభోత్సవంలో డీఈవో షేక్ షంషుద్దీన్**



**బద్వేల్,జూన్27.అక్షర టైమ్స్:-** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పై భయాందోళనలు వీడాలని కడప జిల్లా డీఈవో షేక్ శంషుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టెట్ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎన్సీటిఈ మార్గదర్శకాలకు అనుగుణంగా 2028 ఆగస్టు 31 లోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాల్సి ఉందని, దీనిపై కొందరు ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయులకు ఆందోళన అవసరమేలేదని, బోధనలో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించడం పెద్ద సమస్యేమి కాదన్నారు. అయితే విద్యాబోధన ఒకవైపు, కుటుంబ బాధ్యతలు మరొక వైపు చూస్తూ టెట్ పరీక్షకు ప్రిపేర్ కావడం కొంత ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో ఉపాధ్యాయుల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయ సంఘాలపై ఉందన్నారు. ఇందులో భాగంగా యుటిఎఫ్ ఉపాధ్యాయులకు ఉచిత కోచింగ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన నిరుద్యోగులకు డీఎస్సీ ఉచిత కోచింగ్ ను నిర్వహించి నిరుద్యోగుల మన్ననలను అందుకున్నారన్నారు. యుటిఎఫ్ ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలు చేస్తూనే, మరోవైపు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఉపాధ్యాయ సంఘాల కృషి వల్ల ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తున్నదని తెలిపారు . యుటిఎఫ్ నిర్వహించే కోచింగ్ ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణతను తప్పనిసరి చేయడం సహేతుకం కాదన్నారు. బోధనలో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యాహక్కు చట్టం 23 (1) కి సవరణ చేపట్టి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆలోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష పై దృష్టి కేంద్రీకరించి, సన్నద్ధతకు సమయం వెచ్చిస్తే పాఠశాలల్లో విద్య బోధన కుంటుపడుతుందని వారు పేర్కొన్నారు. యుటిఎఫ్ ఒకవైపు టెట్ పరీక్ష రద్దుకు పోరాటాలు చేస్తూనే మరోవైపు, ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత పొందేందుకు కృషి చేస్తుందని వారు తెలిపారు. టెట్ ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులెవరూ ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులు టెట్ పాస్ అయ్యేందుకు అవసరమైన కృషిని యుటిఎఫ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. టెట్ పరీక్ష సులభంగా పాస్ అయ్యేందుకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నామ మాత్రపు ఖరీదుతో పుస్తకాలు రూపొందించి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రాష్ట్రంలో పేరెన్నికగన్న నిపుణులైన ఫ్యాకల్టీతో కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టెట్ బోధకులు కోవెల ప్రసాద్ రెడ్డి, బి.మస్తాన్ వలి యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.డి.దేవదత్తం, ఎన్.కంబగిరి, సి.సుదర్శన్, జె.వి.సుబ్బారెడ్డి, ఎ.వీరనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, చెరుకూరి శ్రీనివాసులు, బి.ప్రసన్నలక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నిర్మాణ బలోపేతానికి సమాచార సేకరణ



**వేంపల్లె,జూన్27.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమం శనివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కడప జిల్లా సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ పాల్గొన్నారు. పార్టీ నిర్మాణంలో సమాచార సేకరణ ఎంతో కీలకమని, గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు బలమైన కమిటీలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ తెలిపారని రవిశంకర్ పేర్కొన్నారు. అనంతరం కడప జిల్లా పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు చిలకం మధుసూదన్ రెడ్డిని రవిశంకర్ కలిశారు.

# పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి

**పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని కేంద్రానికి డిమాండ్**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా" ఎన్.తులసి రెడ్డి**



**వేంపల్లె,జూన్27.అక్షర టైమ్స్:-** ఇటీవల పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగాయన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచిందని, ప్రస్తుతం ముడి చమురు ధరలు తగ్గిన నేపథ్యంలో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. పెట్రోల్, డీజిల్పై పెంచిన రూ. 8, వంట గ్యాస్ సిలిండర్పై పెంచిన రూ. 89, కమర్షియల్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, వేముల మండల అధ్యక్షుడు వెంకటేశు, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, వేమరాజా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్,జూన్27.అక్షర టైమ్స్:-** పేద ప్రజలు అనారోగ్యానికి గురి అయితే ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బద్వేల్ పట్టణంలోని 23వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ అజీజ్ అనారోగ్యానికి గురికావడంతో, వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.35,184/- (ముప్పై ఐదు వేల నూట ఎనభై నాలుగు రూపాయలు) విలువైన చెక్కును ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు శనివారం బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి గ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాను కల్పిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో తాము కూడా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణలో వేగం పెంచాలి

**నిర్లక్ష్యంపై చర్యలు తప్పవు : కమిషనర్ బి.శేషన్న**



**నంద్యాల,జూన్27.అక్షర టైమ్స్:-** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ప్రతి అర్హులైన ఓటరు వివరాలను నమోదు చేయాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో పాటు, సేకరించిన వివరాలను వెంటనే డిజిటైజ్ చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. జూన్ 27 సాయంత్రం 4 గంటల నాటికి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో నమోదైన పురోగతిని ఆయన వెల్లడించారు. మొత్తం 2,76,813 మంది ఓటర్లలో 2,27,003 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే 38,966 ఫారాలు ఆన్లైన్లో డిజిటైజ్ చేసి సమర్పించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ఫారాల పంపిణీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీఎల్ఓలకు స్పష్టం చేశారు. ప్రతి ఓటరిని తప్పనిసరిగా సంప్రదించి వివరాలు సేకరించాలని, పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయడం ప్రతి బీఎల్ఓ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరీష్, శానిటేషన్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో రాజకీయ నాయకుల సందడి





**వేంపల్లె,జూన్27.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలో జరిగిన వివాహ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేంపల్లె - పులివెందుల బైపాస్ రోడ్డులోని ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఇడుపులపాయ గ్రామపంచాయతీ వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్ కుమార్తె వాణి, వెంకటేష్ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి , జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి తదితరులు హాజరై వధూవరులు వాణి, వెంకటేష్లను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని

# పంతం నానాజీ ఖబడ్దార్ జగన్న ఆదేశాలు ఇస్తే మా అడుగుల చప్పుడుకు నీ గుండె ఆగిపోతుంది



**ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ ఇసాక్ బాష**

**నంద్యాల,జూన్27.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి మాటల మంటలు రేగుతున్నాయి! వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై నంద్యాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిప్పులు చెరుగుతున్నాయి. పంతం నానాజీకి నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. "జగనన్న ఆదేశం ఇస్తే..మా అడుగుల చప్పుడుకే నీ గుండె ఆగిపోతుంది.. ఖబడ్దార్!" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజం... కానీ విజ్ఞత మరచి, కోట్లాది మంది అభిమానించే ఒక ప్రజా నాయకుడిపై నోరుపారేసుకుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని నంద్యాల సాక్షిగా వైసీపీ నేతలు హెచ్చరించారు. జగనన్నను ఒక్క మాట అన్నా.. సహించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు! కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ.. జగన్ మోహన్ రెడ్డిపై చేసిన అసందర్భ, అనుచిత వ్యాఖ్యల పట్ల నంద్యాల లో వైఎస్సార్సీపీ శ్రేణుల గుండెల్లో ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడ్డాయి! ఖబడ్దార్ నానాజీ అంటూ ఎమ్మెల్సీ ఇసాక్ బాష చేసిన హెచ్చరికలతో నంద్యాల రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. నాయకుడిపై ఉన్న గుండె నిండా అభిమానంతో, వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంతం నానాజీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ను ముట్టడించారు. అక్కడ ఎస్ఐ కృష్ణారెడ్డికి నానాజీ అనుచిత వ్యాఖ్యలపై అధికారికంగా ఫిర్యాదు పత్రాలను అందజేశారు. చట్టం ముందు ఎవరైనా ఒకటేనని, జగనన్నపై విషం చిమ్మితే ఊరుకునేది లేదని ఖరాఖండిగా చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రెటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, వైసిపి రాష్ట్ర స్పోక్ పర్సన్ రవికుమార్,స్టేట్ ఎస్ టీ సెల్ సెక్రెటరీ ఆంజనేయులు, రాష్ట్ర ఎస్ టీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామ సుబ్బయ్య, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ,వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ భాష, వైసిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ వైసిపి అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, వైసిపి నంద్యాల అసెంబ్లీ ఎస్టి సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు చింత శ్రీనివాసులు, మేస చంద్ర శేఖర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకు సర్వం సిద్ధం



**నంద్యాల,జూన్27.అక్షర టైమ్స్:-** రేపు (జూన్ 28) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ పిలుపునిచ్చారు. కార్యక్రమంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు 2,38,404 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1,313 పోలియో బూత్లు, 46 ట్రాన్సిట్ పాయింట్లు, 67 మొబైల్ బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో 605 మంది ఏఎన్ఎంలు, 369 మంది ఎంఎల్హెచ్పీలు, 1,595 మంది ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సుదర్శన్ బాబు మాట్లాడుతూ 0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీలో డీసీహెచ్ఎస్ డాక్టర్ లలిత, మున్సిపల్ కమిషనర్ బి శేషన్న , ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2022,2023 వ సంవత్సరంలో డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 2000 రూపాయల నిరుద్యోగ వికాస భృతి

**నంద్యాల నియోజకవర్గ విద్యార్థిని,**

**విద్యార్థులు మీ పేరు నమోదు చేసుకొనే సదవకాశం.**




**నంద్యాల,జూన్27.అక్షర టైమ్స్:-**నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ అన్న ఇప్పటికే ఎన్నో రకాలుగా సేవ,సహాయ సహకారాలు,ఆర్థిక సహకారాలు నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అందిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా గోళ్ళ రాజేష్ సేవ పథకాల్లో భాగమైన నిరుద్యోగ వికాస భృతి,డిగ్రీ లేదా పీ.జీ 2022,2023 సంవత్సరం లో పూర్తి చేసిన యువతి, యువకులకు ప్రతి నెల 2000 వేల రూపాయలు అందిస్తున్నారు.ఇప్పటికే మూడు విడతలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరికొంతమంది కొత్తగా నమోదు చేసుకొనేందుకు విద్యార్థులకు సదావకాశం. ఈ అవకాసం కేవలం నంద్యాల నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే గమనించగలరు.

**ఆఫీస్ అడ్రెస్:**

నూనెపల్లె కరెంట్ ఆఫీస్ ఎదురుగా సాయి ఆనంద నిలయం కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ ఐసిఐసిఐ బ్యాంక్ అప్పైర్ నంద్యాల

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే డా”పార్థసారధి



**ఆదోని,జూన్27.అక్షర టైమ్స్:-** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే తన లక్ష్యమని ఆదోని ఎమ్మెల్యే డా”పార్థసారథి తెలిపారు .ప్రజ సమస్యల పరిష్కారమ” కార్యక్రమంలో భాగంగా శనివారం అంబేద్కర్ నగర్లో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా కమ్యూనిటీ మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్కువ వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, అలాగే కొండపై నివాసం ఉంటున్న కుటుంబాలకు డ్రైనేజీ, రహదారి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదనంగా కాలనీలోని పలు మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను కూడా వివరించారు.ప్రజల వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే డా. పార్థసారథి , సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి, సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది, విద్యుత్ శాఖ ఏఈలు, ఇతర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు రమేష్, బొబ్బిలి వైపీ వీరేష్, సన్నప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేస్తాం






చిన్న పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి 28 జూన్ 2026 ఆదివారం 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి ఒక చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి.పట్టణం, నియోజకవర్గం, మండలం, పంచాయతీ, ప్రతి ఒక గ్రామం మీ సమీపంలోని పోలియో బూత్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ సీ లేదా అంగన్‌వాడీ కేంద్రంలో ఉచితంగా పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయి.పిల్లలకు ఇప్పటికే పోలియో చుక్కలు వేసి ఉన్నా,ఈ కార్యక్రమంలో మళ్లీ తప్పనిసరిగా వేయించాలి. పోలియో రహిత భారతదేశం కోసం మనమందరం కలిసి కృషి చేద్దాం.ప్రతి చిన్నారికి రెండు చుక్కలు పోలియోకు శాశ్వత ముగింపు ని ఇచ్చి చిన్నారులను ఆరోగ్య వంతులుగా చేద్దాం.

దొంతు శివయ్య

రైల్వే కోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు, పుల్లంపేట మండలం టీడీపీ నాయకులు

# ఏసీ కొనాలని ఉందా? కేవలం రూ.1 కే కొత్త ఏసీని ఇంటికి తీసుకెళ్లండి.. రిలయన్స్ అదిరిపోయే ఆఫర్లు!



రిలయన్స్ డిజిటల్‌తో పాటు, విజయ్ సేల్స్ కూడా అతిపెద్ద ఏసీ ఫెస్టివల్‌ను నిర్వహిస్తోంది. అమెజాన్ కూడా ఎయిర్ కండిషనర్ మోడళ్లపై భారీ తగ్గింపులను అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ విజయ్ సేల్స్ అధికారిక సైట్లలో ఈ ఆఫర్లను ప్రచారం చేసే.. ఈ వేసవిలో మీరు కొత్త ఎయిర్ కండిషనర్ కొనాలని ప్లాన్ చేస్తుంటే, రిలయన్స్ డిజిటల్ చిల్ ఫెస్ట్‌లో ఏసీలపై లభించే గొప్ప డిస్కౌంట్లు, అద్భుతమైన డీల్స్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. రిలయన్స్ డిజిటల్ చిల్ ఫెస్ట్ సేల్ సందర్భంగా కంపెనీ కస్టమర్లకు నో-కాస్ట్ EMI ఆప్షన్లు, 20,000 రూపాయల వరకు డిస్కౌంట్లు, ఎంపిక చేసిన మోడళ్లపై ఉచిత ఇన్‌స్టాలేషన్‌తో సహా అనేక ఆఫర్లను అందిస్తోంది. మీరు పాత ఏసీని అప్‌గ్రేడ్ చేయాలనుకున్నా లేదా సరికొత్త కూలింగ్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేయాలనుకున్నా, రిలయన్స్ డిజిటల్ చిల్ ఫెస్ట్ తక్షణ బ్యాంక్ డిస్కౌంట్లు, భారీ క్యాష్‌బ్యాక్ ఆఫర్ల కలయికతో ప్రీమియం ఎలక్ట్రానిక్స్‌ను మరింత సరసమైన ధరలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తక్షణ తగ్గింపు: ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్‌లను ఉపయోగించి రూ. 20,000 వరకు తగ్గింపును పొందండి.

# కూటమి పాలకులు పిల్లల భవిష్యత్తుతో చెలగాటం

**వైఎస్ఆర్సీపీ నాయకుడు గడ్డం నారాయణ రెడ్డి ధ్వజం**



**నందవరం,జూన్27.అక్షర టైమ్స్:-** నందవరం మండలం హాలహర్వి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి పూర్తిగా కూటమి ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైఎస్ఆర్సీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 151 మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ పాఠశాలలో కనీసం బోధనా సిబ్బంది లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. శనివారం ఉపాధ్యాయుల కోసం పాఠశాల ముందు విద్యార్థులు ఆందోళన చేపట్టిన విషయం తెలుసుకొన్న ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం హాలహర్వి పాఠశాలకు ఒక్క ఉపాధ్యాయుడిని కూడా నియమించకపోవడం దారుణమని మండిపడ్డారు. ఉన్న ఏకైక ఉపాధ్యాయుడు అనారోగ్య, సర్జరీ సమస్యలతో సతమతం అవుతూ సుదీర్ఘ మెడికల్ లీవ్‌లోకి వెళ్తుంటే, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. చివరకు 150 మంది విద్యార్థుల చదువు బాధ్యతను ఒక స్థానిక యువతిపై నెట్టివేయడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట అని ఆయన ఎద్దేవా చేశారు. తమ పిల్లల చదువు ఏమవుతుందోనని ఆందోళనతో విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డెక్కి నిరసన తెలపడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన అన్నారు.కేవలం ఉపాధ్యాయుల కొరత మాత్రమే కాకుండా, పాఠశాల భవన నిర్మాణాలను కూడా కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని నారాయణ రెడ్డి ఆరోపించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' పథకం ద్వారా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు నిలిపివేసి మధ్యలోనే ఆపేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం విద్యార్థులు అసంపూర్తిగా ఉన్న ప్రమాదకరమైన భవనంలోనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, డిప్యుటేషన్ పద్ధతిలోనైనా ఉపాధ్యాయులను నియమించాలని, ఆగిపోయిన భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట శ్రీనివాసులు, శాంతిరాజు , నాగరాజు, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటర్ వెరిఫికేషన్ అవసరం: గుడిసె ఆది కృష్ణమ్మ

**ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించిన గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఎన్నికల సంఘం చేపట్టిన వెరిఫికేషన్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలిని పిలుపు**

**పారదర్శక ఎన్నికలకు ఓటర్ వెరిఫికేషన్ కీలకమని పేర్కొన్న గుడి కృష్ణమ్మ**






**ఆదోని,జూన్27. అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణంలోని శంకర్ నగర్ 24వ వార్డులో నిర్వహించిన సార్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , సిద్ధార్థ నాయుడు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు నమోదు, వెరిఫికేషన్ ప్రక్రియ ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను ధృవీకరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లుబావి మల్లీ, మహదేవ, సాదిక్ వలి, రాజశేఖర్, బసవరాజు, శ్రీరాములు, జగదీష్ , బాబురావు, విజయ్ తో పాటు స్థానిక పార్టీ నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, కార్యకర్తలు మరియు జనసేన నాయకులు ప్రజలు పాల్గొన్నార.

**జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేస్తాం**

చిన్న పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి 28 జూన్ 2026 ఆదివారం 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి ఒక చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి.పట్టణం, నియోజకవర్గం, మండలం, పంచాయతీ, ప్రతి ఒక గ్రామం మీ సమీపంలోని పోలియో బూత్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ సీ లేదా అంగన్‌వాడీ కేంద్రంలో ఉచితంగా పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయి.పిల్లలకు ఇప్పటికే పోలియో చుక్కలు వేసి ఉన్నా,ఈ కార్యక్రమంలో మళ్లీ తప్పనిసరిగా వేయించాలి. పోలియో రహిత భారతదేశం కోసం మనమందరం కలిసి కృషి చేద్దాం.ప్రతి చిన్నారికి రెండు చుక్కలు పోలియోకు శాశ్వత ముగింపు ని ఇచ్చి చిన్నారులను ఆరోగ్య వంతులుగా చేద్దాం. దొంతు శివయ్య రైల్వే కోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు, పుల్లంపేట మండలం టీడీపీ నాయకులు

# ఎయిర్‌టెల్ 30 రోజుల వ్యాలిడిటీతో 12 కొత్త రీఛార్జ్ ప్లాన్స్.. డేటా, కాల్స్ మరెన్నో బెనిఫిట్స్!




మీకు ఎక్కువ డేటా అవసరాలు ఉంటే రూ.429 ప్లాన్ మీకు ఒక అద్భుతమైన ఎంపిక కావచ్చు. ఇది 30 రోజుల వ్యాలిడిటీతో పాటు, రోజుకు 2.5+B డేటా అలవెన్స్‌ను అందిస్తుంది. అదనంగా ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఉంటాయి..మీరు కూడా ప్రతి నెలా మీ మొబైల్‌ను రీఛార్జ్ చేసే ఇబ్బందితో విసిగిపోయి ఉంటే, ఎయిర్‌టెల్ నుండి వచ్చిన ఈ వార్త మీకు ఎంతో అవసరమైన ఉపశమనాన్ని అందిస్తుంది. ఎయిర్‌టెల్ పూర్తి 30 రోజుల వ్యాలిడిటీని అందించే అనేక ప్లాన్‌లను అందిస్తోంది. ఇప్పటి వరకు, చాలా మొబైల్ ప్లాన్‌లు 28 రోజుల వ్యాలిడిటీతో వచ్చేవి. దీనివల్ల వినియోగదారులు సంవత్సరానికి 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వచ్చేది. అయితే, ఈ అసౌకర్యాన్ని గుర్తించి ఎయిర్‌టెల్ ఇప్పుడు 30 రోజుల వ్యాలిడిటీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఈ ఎయిర్‌టెల్ ప్లాన్‌లలో కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్, ఓటీటీ యాక్సెస్ మరియు అనేక ఇతర అదనపు ప్రయోజనాలు ఉన్నాయి.

**ఎయిర్‌టెల్ రూ.319 ప్లాన్**

ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 30 రోజుల పూర్తి వ్యాలిడిటీతో పాటు రోజుకు 1.5+దీ డేటాను అందిస్తుంది. దీనితో మీరు సోషల్ మీడియా వాడకం, వెబ్ బ్రౌజింగ్, వీడియో స్ట్రీమింగ్ వంటి పనులను సులభంగా నిర్వహించుకోవచ్చు. ఇందులో అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌ల సౌకర్యం కూడా ఉంది. అంతేకాకుండా ఈ ప్లాన్‌లో ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే, అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం, ఎయిర్‌టెల్ మ్యూజిక్, గూగుల్ వన్ ద్వారా 30+దీ క్లౌడ్ స్టోరేజ్ వంటి డిజిటల్ ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి దీనిని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 30 రోజుల వ్యాలిడిటీతో మొత్తం 25+దీ డేటాను అందిస్తుంది. ఇందులో అపరిమిత లోకల్, ఎస్టీడీ, రోమింగ్ కాలింగ్ సౌకర్యాలు ఉన్నాయి. దీనితో మీరు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా దేశవ్యాప్తంగా కాల్స్ చేసుకోవచ్చు. ఎస్ఎంఎస్‌ల విషయానికొస్తే, ఈ ప్లాన్ మొత్తం 300 మెసేజ్‌లను అందిస్తుంది. డేటా అలవెన్స్ అయిపోతే, ప్రతి ఎంబీకి 50 పైసల చొప్పున ఛార్జీలు వర్తిస్తాయి. అదనంగా ఈ ప్లాన్ హలో ట్యూన్స్, అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియంకు కూడా యాక్సెస్ ఇస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.379 ప్లాన్**

ఎయిర్‌టెల్ రూ.379 ప్లాన్ వినియోగదారులకు ఒక సమతుల్యమైన ఎంపిక. ఈ ప్లాన్ రోజుకు 2+B డేటాను అందిస్తుంది. దీనితో పాటు ఇందులో అపరిమిత కాలింగ్, రోజుకు 100 మీలు కూడా ఉంటాయి. ఈ ప్లాన్ ముఖ్య ఆకర్షణ దాని అదనపు ప్రయోజనాలలో ఉంది. వాటిలో అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం, ఎయిర్‌టెల్ మ్యూజిక్, హలో ట్యూన్స్, గూగుల్ వన్ ద్వారా 30+B క్లౌడ్ స్టోరేజ్ వంటివి ఉన్నాయి.

**ఎయిర్‌టెల్ రూ.429 ప్లాన్**

మీకు ఎక్కువ డేటా అవసరాలు ఉంటే రూ.429 ప్లాన్ మీకు ఒక అద్భుతమైన ఎంపిక కావచ్చు. ఇది 30 రోజుల వ్యాలిడిటీతో పాటు, రోజుకు 2.5+దీ డేటా అలవెన్స్‌ను అందిస్తుంది. అదనంగా ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఉంటాయి. ఈ ప్లాన్ ముఖ్యమైన విశేషం ఏమిటంటే ఇది 5+ నెట్‌వర్క్ సపోర్ట్‌తో పాటు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లేకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.589, రూ.605 ప్లాన్‌లు**

ఎయిర్‌టెల్ రూ.589 ప్లాన్ 50+B డేటాను అందిస్తుండగా, రూ.605 ప్లాన్ 60+B డేటాను అందిస్తుంది. ఈ రెండు ప్లాన్‌లు 30 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాలింగ్, 300 ఎస్ఎంఎస్‌ల పరిమితితో వస్తాయి. వీడియో స్ట్రీమింగ్, గేమింగ్ లేదా ఇంటి నుండి పని చేయడం కోసం ఎక్కువ ఇంటర్నెట్ డేటాను వినియోగించే వ్యక్తులకు ఈ ప్లాన్‌లు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటాయి.

**డేటా వోచర్లు, వినోద ప్రణాళికలు**

అదనపు డేటా లేదా ఓటీటీ ప్రయోజనాలు కోరుకునే వినియోగదారుల కోసం ఉద్దేశించిన ప్లాన్‌లకు ఎయిర్‌టెల్ వ్యాలిడిటీ పీరియడ్‌ను 30 రోజులకు పొడిగించింది. ఎయిర్‌టెల్ రూ.48 ప్లాన్, జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు 1+B డేటాను అందిస్తుంది. అదే సమయంలో రూ.100 ప్లాన్ 6+B డేటాతో పాటు జియోహాట్‌స్టార్ మొబైల్ ం టీవీకి యాక్సెస్‌ను అందిస్తుంది. రూ.161 ప్లాన్ 12+B డేటాను అందిస్తుంది. అయితే ఇందులో ఎలాంటి ప్రయోజనాలు ఉండవు. మీరు మీ డేటాతో పాటు వినోదాన్ని కూడా కోరుకుంటే, రూ.195 ప్లాన్ ఒక మంచి ఎంపిక. ఇది 12+దీ డేటాతో పాటు జియోహాట్‌స్టార్, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లేకి యాక్సెస్‌ను అందిస్తుంది. అంతేకాకుండా రూ.361 ప్లాన్ 50+దీ డేటా, 3 నెలల ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తుంది. ఇది ఎక్కువ డేటాను ఉపయోగించే వినియోగదారులకు ఒక అద్భుతమైన ఎంపిక.

**రూ.279 వినోద ప్రణాళిక**

ఎయిర్‌టెల్ రూ.279 ప్లాన్‌ను ప్రత్యేకంగా ఓటీటీ ప్రియుల కోసం రూపొందించారు. ఇది కేవలం 1+దీ డేటాను మాత్రమే అందిస్తున్నప్పటికీ, నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్, జీ మరియు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే వంటి అనేక ప్లాట్‌ఫారమ్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది.

# యుద్ధ మేఘాల మధ్య పసిడికి కష్టాలు.. భారీగా తగ్గనున్న బంగారం, వెండి ధరలు నిపుణుల అంచనాలివే..!

అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరగడం వల్ల బంగారం ధరలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. డాలర్ ఇండెక్స్ పెరిగినప్పుడు, ఇతర కరెన్సీలు ఉన్న దేశాలకు బంగారం కొనుగోలు చేయడం భారంగా మారుతుంది. తద్వారా డిమాండ్ తగ్గుతుంది.. సాధారణంగా ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా లేదా రాజకీయ అనిశ్చితి నెలకొన్నా, పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. దీనివల్ల ధరలు పెరుగుతాయి. కానీ, ప్రస్తుత అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల సమయంలో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత కొన్ని వారాలుగా బంగారం, వెండి ధరలు భారీగా ఒత్తిడికి లోనవుతున్నాయి. అమెరికా- ఇరాన్ యుద్ధం మొదలైన తర్వాత బంగారం ధరలు 8 శాతం మేర పడిపోయాయి. పారిశ్రామికంగా డిమాండ్ ఉన్న సిల్వర్ ధరలు సైతం ఒత్తిడికి గురయ్యాయి. యుద్ధం మొదలైనప్పటి నుంచి చూసుకుంటే ప్రస్తుతం 16 శాతం మేర దిగువన ట్రేడవుతోంది. కామెక్స్ మార్కెట్లో గత రెండు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన గోల్డ్ రేటు ఈ రోజు కాస్త పెరిగింది. ప్రస్తుతం 4800 డాలర్ల వద్ద ఔన్స్ బంగారం ట్రేడవుతోంది. ఇక కామెక్స్ సిల్వర్ రేటు ఔన్సుకు ఈరోజు 77 డాలర్ల వద్ద ఉంది. హార్ముజ్ జలసంధిని నిర్బంధించిన క్రమంలో ఇరాన్ అధికారులు శాంతి చర్చలకు ముందుకు వచ్చినట్లు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు.

**ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు ఇవే:**

అమెరికా డాలర్ బలోపేతం: అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరగడం వల్ల బంగారం ధరలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. డాలర్ ఇండెక్స్ పెరిగినప్పుడు, ఇతర కరెన్సీలు ఉన్న దేశాలకు బంగారం కొనుగోలు చేయడం భారంగా మారుతుంది. తద్వారా డిమాండ్ తగ్గుతుంది.

